
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ప్రత్యక్షదైవం షిరిడీ సాయి
అంకుశం
www.ankusam.com



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 19 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము

ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు





(అంకుశం, అమరావతి, మే 19)

రాష్ట్రంలో జూన్ 12 తరువాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది - మిగతా2లో

## మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'



- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలి
- తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు.

అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖ

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటి వరకూ ఆ పథకం ప్రస్తావన తీసుకురాకపోవడంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ - మిగతా3లో

## వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ
- రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరం
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్

అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో అంతర్గత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని, తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. - మిగతా3లో

## రూ. 10 లక్షలలోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

- ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు రూ.344 కోట్లు
- టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, అధికారులకు సూచించిన మంత్రి నిమ్మల



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ. 10 లక్షల లోపు విలువ చేసే పనులు చేసుకోవచ్చని నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వెల్లడించారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.344 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈనెలాఖరు నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ అండ్ ఎం పనుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంత పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయటం ముదావహమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందు అంటే, నేటి నుంచి కేవలం పది పన్నెండు రోజులు - మిగతా3లో

## మహిళల హక్కులకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు

మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నూతన వెబ్ సైట్

బాధ్యతల స్వీకరణ అనంతరం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ




(అంకుశం, అమరావతి, మే 19):

రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా, వారి హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా ఆమె మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శైలజ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా, - మిగతా2లో

## రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులు

- 2,100 మంది తలసీమియాతో బాధపడుతున్నారు
- బాధితులకు ఉచితంగా రక్తమార్పిడి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్




(అంకుశం, అమరావతి, మే 19):

రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా, 2,100 మంది తలసీమియాతో బాధపడుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నోడలాఫిసర్లకు అవగాహన - మిగతా2లో

# మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'

-మొదటిపేజీ తరువాయి

అమలు చేయడానికి ముహూర్తం ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలని వైఎస్సార్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని బొత్స తెలిపారు. సోమవారం విశాఖ నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన బొత్స.. ' తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు. ఆడబిడ్డ నిధి పథకం అమలుకు %జూ%4కి సంబంధం ఏమిటి?, %జూ%4 కి పథకాలకు లింక్ పెట్టడం ఏమిటి..? , లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది. ఈ పథకం అమలు చేయనట్టేనా.. ఆడ బిడ్డ నిధి పథకంపై కూటమి నేతలు స్పందించాలి. ఇస్తారో ఇవ్వరో కూటమి ప్రభుత్వం చెప్పాలి. రాష్ట్రంలో మహిళలు అందరూ ఆలోచించాలి. ప్రభుత్వ డొంక తిరుగుడు వ్యవహారాన్ని గమనించాలి. ఆడ బిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి. లేదంటే మహిళలను మోసం చేసిన వారు



అవుతారు. విశాఖ ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నారు. 6 నెలలుగా జీవీఎంసీ కమిషనర్ లేరు.కీలకమైన జీవీఎంసీ కమిషనర్ స్థానాన్ని భర్తీ చేయకపోవడం దురదృష్టం. కూటమి ప్రభుత్వానికి అధికారం, దోచుకోవడం మాత్రమే అవసరం. కూటమి పార్టీల మధ్య సంఖ్యత లేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేసే ఆలోచనే తప్ప ప్రజా సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవు. పోలీసులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని అబాసూపాలు చేస్తుంది. ఏడాది పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. అన్ని వ్యవస్థలను ప్రభుత్వం చేతిలో పెట్టుకుని చట్టాన్ని చుట్టంగా చేసుకున్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు నష్టపోతారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం తరువాత మోసం చెయ్యడం బాబుకి అలవాటే' అని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా



వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహాదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# మద్యం స్కామ్ అరెస్ట్‌లు ఎవరు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరినీ అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని



ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

-మొదటిపేజీ తరువాయి

కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మహిళల హక్కులకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. గత ఐదేళ్లలో మహిళా కమిషన్ లో ఫిర్యాదులను పట్టించుకోలేదని, పాత ఫిర్యాదుల దుమ్ముదులిపి ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. అవసరమైత జాతీయ మహిళా కమిషన్ దష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కషి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై అసభ్య పోస్ట్ లు పెడుతున్నారని, వారు తమ తీరు మార్చుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శైలజను మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ప్రముఖ వ్యాపార, విద్యా వేత్త రాయపాటి గోపాలకృష్ణ, రమేష్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శివ నాగమల్లేశ్వరరావు, బంధువులు, కుటుంబ సభ్యులు తదితరులు అభినందించారు.

## రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులు

-మొదటిపేజీ తరువాయి

కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణలో భాగంగా సోమవారం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నాం. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు. 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం. హిమోఫిలియా సోసైటీ, రెడ్‌క్రాస్ సంస్థలు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎంతగానో కషి చేస్తున్నాయి. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి భాగస్వాములవ్వాలని ప్రభుత్వం కోరుతోంది. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ ఎంతగానో తోడ్పడుతుంది.

## జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

-మొదటిపేజీ తరువాయి

దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రూ. 10 లక్షల లోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

-మొదటిపేజీ తరువాయి

మాత్రమే ఉన్నందున తక్షణం పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందని మంత్రి సూచించారు. ఇందుకు సూపరిండెంట్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ చేయటం ద్వారానే సకాలంలో పూర్తి కాగలవన్నారు. 10 లక్షలు దాటిన పనులకు ఏడు రోజుల గడువులో పూర్తి చేసే విధంగా షార్ట్ టెండర్లు పిలవాలని సూచించారు. రూ 10 లక్షల లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చని రామానాయుడు తెలిపారు. ఆ రకంగా ఎక్కడికి అక్కడ సాగునీటి సంఘాలను చైతన్య పరచడం ద్వారా పనులు త్వరితగతిని పూర్తయ్యేలా చైతన్య పరచాలని ఇరిగేషన్ అధికారులకు, ఎమ్మెల్యేలకు సలహా ఇచ్చారు. గత ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులను గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. కాలవల్లో తట్ట మట్టి తీయలేదు అన్నారు. కనీస మరమ్మతులైన షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయడం మరిచిందన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు అన్నారు. గతంలో వందలు, వేల కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు డ్రైన్స్ నిర్మిస్తే, 2019లో వచ్చిన ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో కనీస మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. ఫలితంగా ఆ పనులన్నీ పాడు పడే పోయే విధంగా తయారయ్యాయి అని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నట్టు చెప్పారు. టెలికాన్ఫెరెన్సో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, కడా కమిషనర్ రామసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

**తిరుపతి :** కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

## సొంత మండలానికి

# రోడ్డు వేయించుకోలేని దద్దమ్మ తోపు ప్రకాష్ రెడ్డి

- ఓట్లు వేస్తారా లేదా అని చూసి రోడ్లు వేస్తారా
- కనగానపల్లి మండలంలో రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం.. ఎమ్మెల్యే సునీత






**అంకుశం న్యూస్ అనంతపురం మే 19 :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లు పరిపాలించి నియోజకవర్గాన్ని నాశనం చేశారని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిసొంత మండలంలో కూడా గ్రామాలకు రోడ్లు వేయించలేని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కనగానపల్లి మండలం, బాళేపాళ్యం - నెమలివరం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన 3కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి రోడ్డు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు గ్రామానికి రోడ్డు వేస్తానని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 2కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 3కిలోమీటర్ల రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సునీత పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో రోడ్డు సమస్య ఉందని సర్పంచ్ లక్ష్మీనారాయణ చాలాసార్లు చెప్పారని.. అయితే ఆయన మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేసి గ్రామానికి వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఉన్న గ్రామాల్లో కనీసం గుంతలు పడ్డ రోడ్లకు మట్టి కూడా వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉన్నా.. తక్షణం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికే 65 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరిగినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మరోవైపు ఎన్నికలకు ముందే ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించేది లేదని... కచ్చితంగా హామీలు త్వరలోనే నెరవేరుస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతులకు అందజేస్తామన్నారు. అలాగే తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారికి 15వేల రూపాయల ప్రకారం సాయం అందుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.....

## ధ్వజారోహణంతో ప్రారంభమైన

# కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు



**అంకుశం న్యూస్ తిరుపతి మే 19:** కార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం 9.15 గం.ల నుండి 9.45 గం.ల మధ్య మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అంతకుముందు ఉదయం 5.30 నుండి 9.00 గంటల వరకు ధ్వజప్రతిష్ఠ, రక్షాబంధనం, భేరీతాడనం, నవసంధి, బలిహారణం, తిరుమాడ వీధి ఉత్సవం సాగింది. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ముందుగా పర్యవేక్షించి, 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారని ప్రతీతి. ఈ రోజు రాత్రి 7 నుండి 9 గం.ల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. స్థల పురాణం - ఆకాశరాజు కుమార్తె పద్మావతీ దేవి కలియుగ దైవం శ్రీనివాసుల పరిణయానంతరం ఆకాశరాజు స్వర్గస్థుడు కాగా, అతని కుమారుడు వసుదాసుడు సంతానహీనుడై పూర్వము తమ పూర్వులకు అర్థరాజ్యం ఇచ్చిన నారాయణరాజు మునిమనుమడైన వేంకటరాజునకు నారాయణపుర రాజ్యమును అప్పగించి తాను వేంకటాచలమున తపస్సుచేసి శ్రీనివాసుని పాదారవిందముల ప్రాప్తి పొందగోరెను. వేంకటరాజు వంశమున వేంకట పెరుమాళ్రాజు తన పరిపాలన కాలమందు ఈ కార్వేటినగర నిర్మాణమును గావించి తిరుమలలో శ్రీ వేంకటాచలపతితో కూడి పూజింపబడుచున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవతామూర్తులను తెప్పించి శ్రీ వేఖానసులవారిచే ప్రతిష్టింపజేసెను. ఈ ఆలయ నిర్వహణను రాజుల పరిపాలనానంతరం 1936 సంవత్సరం నుండి దేవాదాయ శాఖ నిర్వహించి, తదుపతి 1989 ఏప్రిల్ 10న తిరుమల తిరుపతి దేవస్థానమునకు అప్పగించబడినది. ఈ ఆలయంలో స్వామివారు సంతాన వేణుగోపాలస్వామిగా ఎంతో ప్రసిద్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి బి. నాగరత్న, ఆలయ అర్చకులు తరణ్ కుమార్, గోపాలా చార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ జీ.సురేష్ కుమార్, పలువురు భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. మే 28న మధ్యాహ్నం 1.30 నుండి 3.30 గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :20-05-2025 ఉదయం - చిన్నశేష వాహనం సాయంత్రం - హంస వాహనం 21-05-2025ఉదయం - సింహ వాహనం సాయంత్రం ముత్యపు పందిరి వాహనం 22-05-2025 ఉదయం - కల్పవృక్ష వాహనసాయంత్రం - ఆర్జిత కళ్యాణోత్సవం/ సర్వభూపాల వాహనం23-05-2025ఉదయం - పల్లకీపై మోహినీ అవతారం సాయంత్రం గరుడ వాహనసేవ 2 4-05-2025 ఉదయం హనుమంత వాహనం సాయంత్రం - సా - వసంతోత్సవం, రాత్రిగజవాహనం25-05-2025 ఉదయం సూర్యప్రభవాహనం సాయంత్రం చంద్రప్రభ వాహనం 26-05-202ఉదయం - రథోత్సవం సాయంత్రం అశ్వవాహనం 27-05-2025ఉదయం - చక్రస్నానం సాయంత్రం - ధ్వజావరోహణం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 22వ తేదీ సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. రూ.750/- చెల్లించి గృహస్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

# అర్జీలను చట్టం పరిధిలో వెంటనే పరిష్కరించండి

- అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో206 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం
- లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే,19:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని PGRS అమలలో భాగంగా PGRS సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 206 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే ఎందుకు మొక్కలు ఎన్ని అవసరము జాబితా ని సిద్ధం చేసి ఆయా హెచ్ ఓ డి లు జిల్లా అటవీ శాఖ అధికారికి పంపవలనని తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో అమల లో విద్య శాఖ, ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ పెండింగ్లో ఉన్నాయని. త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎంపీడీవోలకు, ఈఓపిఆర్డిల్లుకు రేపటి రోజు జిల్లా కలెక్టరేట్లోని PGRS సమావేశ మందిరంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు హాజరుకావాలని తెలిపారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 206. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , , క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

అనంతను కలిసిన పంచాయితీ రాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు.




**అంకుశం న్యూస్అనంతపురం, మే19:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు గా నియమితులైన వెంకటలక్ష్మిపతి రాయదుర్గం నియోజకవర్గ నాయకులతో కలిసి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి అక్రమ కేసులతో కక్ష్యపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ నాయకులను సమన్వయం చేసుకుని కూటమి నేతలు చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## అక్రమణకు గురైన ఆర్ అండ్ బి పిల్లకాలువగట్టును పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 19:** బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో పూడికకు, అక్రమణకు గురైన ఆర్ అండ్ బి పిల్ల కాలువను బిక్కవోలు మండల కూటమి నాయకులతో కలిసి పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, కొమరిపాలెం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 20 జూనియర్ ఎన్ టి ఆర్. పుట్టినరోజు సందర్బంగా మెగా రక్తదాన శిబిరం..

తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 19:** పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తము ఇచ్చేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని, ఈ శిబిరమును విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 19:** అనపర్తి మండలం రామవరంలో భారత మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జయంతి సందర్బంగా విగ్రహనికి నివాళు లర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం,రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నేత రాధాకృష్ణ ను కలిసిన మాజీ మంత్రి వేణు...



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 19:** రాష్ట్ర వైసిపి రైతు విభాగం కన్వీనర్, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ ను మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు ఆదివారం కలిశారు. రాధాకృష్ణ తనయుడు రెడ్డి సందీప్ ఇటీవల ప్రమాదానికి గురి అయి హైదారాబాద్ యశోద లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వేణు రాధాకృష్ణ ను కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సందీప్ త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యం తో ఇంటికి రావాలని వేణు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓగిరాల దేవి, పెంకే గంగాధర్, సాధనలా శివ, పిఠాపురం సత్యనారాయణ, 29 వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారపూడి జనసేన ఆద్వర్యంలో.... లీలా కృష్ణ కు సత్కారం...



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 19:** మండపేట మండలం ద్వార పూడి జనసేన ఆద్వర్యంలో రాష్ట్ర నీటి పారుదల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ ను సత్కరించారు. ద్వారపూడి జనసేన అధ్యక్షులు చింతా శ్రీనివాస్ రావు (దొరబాబు) ఆద్వర్యంలో కపిలేశ్వరపురం మండలం వల్లూరు లోని లీలా కృష్ణ స్వగృహం లో ఆయన్ను కలిసి తమ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అధికారం లోకి రావడం లో లీలా కృష్ణ చేసిన కృషి కి ఫలితంగా ప్రతిష్టాత్మక కార్పొరేషన్ పదవి దక్కిందని పేర్కొన్నారు. లీలా కృష్ణ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లోఎన్ ఎస్ ఆర్ ఎస్ నాయుడు, వైస్ ఎంపిపి గజ్జి వెంకట రమణ, బండారు కృష్ణ, గెద్దడా చిన బాబు, పులి సత్తిబాబు, కొవ్వలి రాజు, తోట కూర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని

**కనిగిరి మే 19 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజ, శ్రీమతి బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, శ్రీమతి దొరసాని దంపతుల కుమారుడు చిరంజీవి వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము,



సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# అనంతపురం అర్బన్ మినీ మహానాడు రేపు అనంతలో





- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కమ్మ భవన్ లో భారీ ఏర్పాట్లు
- పలు కీలక తీర్మాణాలకు ఆమోదం తెలిపే అవకాశం

**అంకుశం న్యూస్ అనంతపురం మే 19:** కమ్మభవన్ వేదికగా ఈ నెల 20 వ తేదీ మంగళవారం రోజున అనంతపురం అర్బన్ నియోజకవర్గ మహానాడు జరగనుంది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సోమవారం మహానాడుకు సంబంధించిన టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. మహానాడులో ఎలాంటి తీర్మాణాలు చేయాలన్నది చర్చించారు. గత రెండేళ్లలో మరణించిన వారికి సంతాపం తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. అర్బన్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మాణాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడించారు. పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి అలాగే పార్టీని ఇంకా బలోపేతం చేసే అంశాల మీద చర్చించినట్టు చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా క్యాడర్ ను సన్నద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత కమ్మ భవన్ లో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కొన్ని సూచనలు చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో అర్బన్ నియోజరవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

## బలభద్రపురం నుండి కాశీ కి చేరుతున్న శివ లింగాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 19:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో కొవ్వూరి రామారెడ్డి (హిందీ మాస్టారు) భార్య అచ్చియమ్మ ఆధ్వర్యంలో సుమారు నెల పదిహేను రోజులు పాటు వంద మంది మహిళలు చే తయారు చేయబడ్డ 73వేల శివ లింగాలు సోమవారం కాశీ కి పంపించడం జరిగింది అని కొవ్వూరి అచ్చియ్యమ్మా అన్నారు. ఆమె మాట్లాడుతూ కొంకుదురు శివాలయం దర్శనం కు వెళ్ళినప్పుడు అక్కడ ఈ శివ లింగాలు భక్తులు తయారు చెయ్యడం చూడడం జరిగింది అని ఇక్కడ నుండి చుట్టూ పక్కల ప్రాంతాల నుండి కోటి శివలింగాలు తయారు చేసి కాశీ కి పంపించడం జరుగుతుంది అని చెప్పారు నేను కూడా ఆ కార్యక్రమం లో పాల్గొని కొన్ని శివ లింగాలు చేశాను అని అన్నారు మాకు కూడా మట్టి పంపిస్తే బలభద్రపురం లో మహిళలు చే చేయిస్తాను అని చెపితే వాళ్ళు గుడి దగ్గర మాత్రం ఇవ్వడం జరుగుతుంది ఇది నిష్ఠ గా భక్తి శ్రద్ధ లు తో చెయ్యాలి అని చెప్పడం తో నేను భగవంతుడు కి ప్రార్ధన చేసుకొని ఇంటి కి రావడం జరిగింది తరువాత రోజు ఆలయ కమిటీ వారు ఫోన్ చేసి మట్టి పంపిస్తాము మీరు మీ గ్రామం లో శివ లింగాలు చెయ్యండి అని చెప్పడం తో ఎంతో సంతోషం గా ఆ శివుడు ఆజ్ఞ గా భావించి ఇక్కడ మహిళ లు తో 100మంది రోజు నెల 15,రోజులు నిష్ఠ గా మాంసహారాలు కు దూరం శివ నామం లో 73,వేల శివ లింగాలు తయారు చేసె విధానం లో గ్రామం లో మహిళలు సహకరించడం జరిగిందిఅని సోమవారం వాటిని కాశీ కి పంపించాం. ఈకార్యక్రమానికి సహకరించిన అందరికి పేరు పేరు నా ధన్యవాదములు తెలియచేసుకొంటున్నాని కొవ్వూరి రామారారెడ్డి (హిందీ మాస్టారు )మా మధ్య లేకున్నా ఆయన స్ఫూర్తి ఆయన చేసిన సేవా కార్యక్రమం లు లో కొనసాగాలని ఆకాంక్ష తో ఈ భక్తి సేవా కార్యక్రమం లు చెయ్యడం జరుగుతుంది అని దివంగత కొవ్వూరి రామారెడ్డి (హిందీ మాస్టారు)భార్య అచ్చియ్యమ్మఅన్నారు.

# నీలంకు ఘనంగా నివాళి

- ఏకగ్రీవ రాష్ట్రపతి నీలం ఒక్కడే
- నల్లపరెడ్డి మాజీ ఐడిసి చైర్మన్
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం
- ప్రాజెక్టుల రూపకర్త నీలం
- రాష్ట్రపతి అయిన రైతు బిడ్డ నీలం



**అంకుశం న్యూస్ అనంతపురం మే 19:** అనంత ఖ్యాతిని ప్రపంచ దేశాలలో ఇనుమడింప చేసిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని ఎపిఐడిసి మాజీ ఛైర్మన్ నల్లపరెడ్డి కొనియాడారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 112వ జయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి నీలం అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, లోక్ సభ స్పీకర్ గా, ఎఐసిసి అధ్యక్షుడుగా, రాష్ట్రపతిగా ఉన్నతమైన పదవులు అలంకరించిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని నల్లపరెడ్డి వివరించారు. నీతి నిజాయితీకి నిలువుటద్దం నీలం సంజీవరెడ్డి అని పేర్కొన్నారు. 1913 మే 19న అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నీలం సంజీవరెడ్డి అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. వెనుకబడిన రాయలసీమ కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి నీలం అని తెలిపారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్నది ఆయన నైజమని తెలియజేశారు. ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభవించిన ఆయన చివరి క్షణాలు అనంతపురంలోనే గడిపారని, ఆయనకు అనంతపురం జిల్లా పట్ల మక్కువ అలాంటిందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అగ్రికల్చర్ అడ్వయిజరీ బోర్డు మాజీ ఛైర్మన్ వెన్నుపూస రామచంద్రారెడ్డి, నీలం అభిమానులు ఆదినారాయణ రెడ్డి, గౌస్, సుధాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం



**అంకుశం న్యూస్ విజయవాడ మే 19 :** విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. అశేష భక్త జనసందోహం సమక్షంలో దేవదాయ, ధర్మదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతాదేవి పర్యవేక్షణలో స్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. సుమారు 600 సంవత్సరాల క్రితం నూజివీడు జమిందారు మేకా రాజా వేంకటాద్రి అప్పారావు జమిందారు ప్రతిష్టించిన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దేవస్థానంలో ఐదు రోజులపాటు పంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమమును అనుసరించి నిర్వహించిన అష్టబంధన సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. తొలుత స్వామి వార్లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, కుంభారాధన, ప్రధాన హెూమములు, మహా పూర్ణాహుతి, కళావాహన, అర్చన, బ్రహ్మఘోష, నీరాజనము నిర్వహించారు. ఐదు రోజుపాటు పీటలపై కూర్చున్న దంపతులు భక్త ప్రవత్తులతో మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానం జీర్ణోద్ధరణ జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సాయంత్రం దేవస్థానం అర్చకుడు రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలోని స్వామి వార్లకు దివ్య శాంతి కల్యాణోత్సవం నిర్వహించారు. దీనికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య ప్రసంగికులు సుదర్శనం సీతారామాచార్యులు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పండిట్ డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్, రుత్విక్కులు రొంపిచర్ల లోకాభిరాము, పరుచూరి నరహరి, అగ్నిహెూత్రం చక్రధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని





**కనిగిరి మే 19 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజ, శ్రీమతి బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, శ్రీమతి దొరసాని దంపతుల కుమారుడు చిరంజీవి వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి

పదవీ విరమణ పొందిన కూడేరు పి.ఎస్ మహిళా హెూంగార్డుకు ఘనంగా సన్మానం

మహిళా హెూంగార్డును సత్కరించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మే 19 :**ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ పదవివిరమణ తర్వాత కుటుంబంతో ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ శాఖ తరపున మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా పోలీస్ శాఖ తోడుగా ఉంటుందని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. సుదీర్ఘ కాలంగా జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన కూడేరు పోలీసు స్టేషన్ మహిళా హెూంగార్డు కృష్ణవేణిను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఛేంబర్లో పూలమాల, శాలువలతో ఆమెను సత్కరించారు. జిల్లా పోలీసుశాఖకు అనుబంధంగా హెూంగార్డు విధుల్లో చేరి మంచి సేవలు అందించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డ్ అయ్యాక శేష జీవితం సుఖమయంగా ఉండాలని... కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్ మరియు %ూ=ా×% లు, సాటి హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## 22న పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు

పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 19 :**సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం మినీ మహానాడు ఈ నెల 22న పుట్టపర్తిలో నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి పార్టీ ఇన్చార్జి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. టీడీపీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఎంపీ పార్థసారథి ,పార్టీ పరిశీలకులు ,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప ,రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ జిల్లా నాయకులు, టీడీపీ ప్రజా ప్రతినిధులు ,మహిళా సంఘాల సభ్యులు,టీడీపీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి నియోజకవర్గ మినీమహానాడు ప్రారంభం మినీ మహానాడులో ప్రవేశపెట్టనున్న పార్టీ తీర్మానాల గురించి సమావేశం లో చర్చ జరుగుతుందని పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు లిపార్టీలో మరణించిన వారికి ,మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు మద్దతుగా సంతాపం తెలపాలని నిర్ణయం తీసుకున్నామని పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు పుట్టపర్తి నియోజకవర్గంలో చేపట్టబోయే కార్యక్రమాలు ,వారిపై కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ ఉంటాయన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి చర్చించి వాటిపై పార్టీ అధిష్టానానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుంది.పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని టిడిపి పార్టీ మరియు అనుబంధ కమిటీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు ,టీడీపీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.